క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం

హన్వాడ: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేపూర్‌లో క్రీడాపోటీలను ప్రారంభించారు. నిత్యం ఆటలు ఆడుతూ దేహధారుడ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మండల అధ్యక్షుడు వెంకటయ్య, రఘురాంగౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

‘ముక్కు నేలకు రాస్తాం’



జడ్చర్ల: గంగాపూర్ నుంచి బాలానగర్ వరకు డబుల్‌రోడ్డు విస్తరణకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయంలోనే నిధులు మంజూరయ్యాయని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. సంబంధిత జీఓ తప్పని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిరూపిస్తే స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తామని అన్నారు. సోమవారం లక్ష్మారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్ష్మారెడ్డిపై పదే పదే తప్పుడు ఆరోపణలు సరికావన్నారు. ఇప్పటికైనా మానుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, రాంమ్మోహన్, నర్సిములు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి హయాంలోనే..

బాలానగర్: మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయంలోనే బాలానగర్ నుంచి గంగాపూర్ వరకు డబుల్ రోడ్డు మంజూరైందని... ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. సోమవారం బాలానగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ వెంకటచారి, లక్ష్మణ్ నాయక్, చెన్నారెడ్డి, బాలునాయక్, వెంకట్‌రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడండి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాకేంద్రంలోని న్యూ మోతీనగర్‌లోని 227 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని... సదరు భూమిని కాపాడాలని పాలమూర్ లేబర్ సంఘం జిల్లా నాయకుడు గోపాలకృష్ణ కోరారు. సోమవారం అర్బన్ ఇన్‌చార్జ్ తహసీల్దార్ దేవేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భూపతి, వెంకట్, పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించాలి

రాజాపూర్: ముదిరెడ్డిపల్లి శివారులోని పల్లె చెరువును సర్వే చేయించి అందులో పెరిగిన కంపచెట్లు తొలగించాలని సోమవారం తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డికి గ్రామ మత్స్య సంఘం సభ్యులు విన్నవించారు. చెట్ల వల్ల చేపలు పట్టేందుకు ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ఆంజనేయులు, చెన్నయ్య, రాములు,శ్రీను, వెంకటయ్య ఉన్నారు.

ప్రారంభమైన ప్రతిష్ఠాపనోత్సవాలు



గండేడ్: వెన్నాచేడ్‌లో లక్ష్మీవేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ మండపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సత్యనారాయణచారి, అనంతాచారి, ఆనందాచారి, పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కలశ, గణపతిపూజ, పుణ్యావచన, శోడశోపచారపూజ, యాగశాలప్రవేశం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, పులిందర్‌రెడ్డి, రామలింగం, ఆలేటి నర్సిములు పాల్గొన్నారు.

23న వేలం పాట

జడ్చర్ల: ఆల్వాన్‌పల్లి సమీపంలోని మీనంబరం శ్రీపరుశవేదీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 23న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపాల్ తెలిపారు. కొబ్బరికాయలు, ప్రసాదం, వాహనాల పార్కింగ్ వేలం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని సూచించారు.



రాచాలలో శివాజీ జయంతి



మున్సిపాలిటీ పరిధిలోని బోయపల్లిలో..



శివాజీ విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

స్ఫూర్తిప్రదాత..ఛత్రపతి శివాజీ



గోపన్‌పల్లిలో శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న డీకే అరుణ, నాయకులు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వైభవంగా నిర్వహించారు. దేశం కోసం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడు శివాజీ అని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ పరిధిలోని మోతీఘణాపూర్‌లో వేడుకల్లో పాల్గొన్నారు.

యువత శివాజీ వీరత్వాన్ని అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గోపన్‌పల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బీజేపీ నేత డీకే అరుణ వే హాజరు అయ్యారు. డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి, కొండా ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జిల్లాకేంద్రంలోని పాలకొండ కూడలిలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ తాటి గణేష్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జడ్చర్లలో హిందుసంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు.

అడ్డాకులలోని రాచాలలో రవీందర్‌రెడ్డి, సూర్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, పల్లి శేఖర్, హరికృష్ణ, సురేష్, శ్రీనివాసులు, చెన్నయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

గండేడ్ పరిధిలోని సల్కర్‌పేట్‌లో మాజీ సర్పంచ్ జితేందర్‌రెడ్డి, గ్రామపెద్దలను యువత సన్మానించారు. ఎంపీటీసీ వెంకటేశం, అంజిలయ్య, తిరపతయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట పరిధిలో వేడుకలు ఘనంగా జరిగాయి. లోకిరేవులో 145 రక్తదానం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాకేంద్రంలో జ్ఞాన నీలి మెరుపు బహుజన మహనీయుల శోభాయాత్ర కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా కన్వీనర్ పాతూరి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

హన్వాడలో ఎంపీపీ బాల్‌రాజు, ఆరెకటిక సంఘం అధ్యక్షుడు రవీందర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దర్పల్లిలో బీజేపీ నాయకుడు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలకు ఏపీ మిథున్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.



లోకిరేవులో రక్త దానం



జడ్చర్ల శోభాయాత్రలో శివాజీ విగ్రహం



జడ్చర్లలో నృత్యం చేస్తున్న యువకులు



సల్కర్‌పేట్‌లో..



జిల్లాకేంద్రం జై భీమ్ చౌరస్తాలో వేడుకలు



పెద్దర్పల్లిలో ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మిథున్‌రెడ్డి

మండల కమిటీ ఎన్నిక

నవాబుపేట: పీఆర్‌టీయూ తెలంగాణ మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్ తెలిపారు. అధ్యక్షుడిగా శాంసుందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా నసీర్, కోశాధికారిగా రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలిగా అరుంధతి, ఉపాధ్యక్షురాలిగా సునీతలను ఎన్నికైనట్లు వివరించారు. నూతన కార్యవర్గానికి వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, ప్రధానకార్యదర్శి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

స్టేషన్ మహబూబ్‌నగర్: సమాజంలో లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంప నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం రీజినల్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లు, నిరుపేదలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఆదిరెడ్డి, కోటేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, నటరాజ్, రాధాకృష్ణ, విజయ్‌కుమార్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీరు పొదుపుగా వాడుకోవాలి

గండేడ్: వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెన్నాచేడ్‌లో గ్రామ పంచాయతీ నిధులతో నూతనంగా వేసిన బోరును ఆయన ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ ఆశన్న, నరేష్, నర్సిములు, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్‌గా సజీవ్‌కుమార్

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా మహబూబ్‌నగర్‌కు చెందిన బి.సజీవ్‌కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో సోమవారం రాష్ట్ర క్రిస్టియన్ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సజీవ్‌కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ రవి కుమార్, ఉమ్మడి జిల్లా చైర్మన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

చిన్నచింతకుంట: ఓ మహిళ అదృశ్యం అయిన ఘటన నెల్లికొండిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శేఖర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మహిళ సోనీ తన భర్తతో గొడవ పడి ఆదివారం ఇంట్లోనుంచి ఎక్కడికో వెళ్లిపోయింది. ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త ఆంజనేయులు గౌడు ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్: ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను తెచ్చి మిడ్జిల్‌ను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. తాను ఇసుక రవాణాను ప్రోత్సహించడం లేదని వివరించారు. వెలుగు కార్యాలయంనకు మంజూరైన ట్రాక్టర్ ప్రారంభించారు. ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ గీతాంజలి, ఎంపీఓ అనురాధ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాలానగర్: రైతులతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. సోమవారం కేతిరెడ్డిపల్లి, సూరారం గ్రామాల్లో చెక్‌డ్యాంలకు శంకుస్థాపన చేశారు. దుందుభీనదిపై మాజీ ఎమ్మెల్యే మల్లురవి హయాంలోనే చెక్‌డ్యాంల నిర్మాణం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. బాలానగర్ నుంచి గంగాపూర్, మోతీఘణాపూర్ నుంచి రాయికల్ వరకు బీటీ రోడ్లు మంజూరయ్యాయని వివరించారు. శంకర్ నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, తిరుపతి, హరిసింగ్, నర్సింహా రెడ్డి, హతిరాం, లింబ్యా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు



రాచాలలో బండను లాగుతున్న ఎద్దులు

అడ్డాకుల: రాచాల శ్రీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద బ్రహోత్సవాల చివరి రోజైన సోమవారం సాయంత్రం ఎద్దుల బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా యాదిరెడ్డిపల్లికి చెందిన అఖిలేష్‌రెడ్డి ఎద్దులు మొదటి స్థానం(రూ.60వేలు), అనంతపూర్ జిల్లా మేడిమాకులపల్లికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డి ఎద్దులు రెండో స్థానం(రూ.50వేలు), నంద్యాల జిల్లా కొత్తకోటకు చెందిన గురునాథ్ ఎద్దులు మూడో స్థానం(రూ.40వేలు), బాపట్ల జిల్లా బల్లకరువకు చెందిన వీరస్వామి చౌదరి ఎద్దులు నాలుగో స్థానం(రూ.30వేలు), గద్వాల జిల్లా పెద్దోడ్డికి చెందిన లక్ష్మీనారాయణ ఎద్దులు ఐదో స్థానం(రూ.20వేలు)లో నిలిచాయి. ఇదిలా ఉండగా గోపాలకృష్ణ, సుధాకర్‌రెడ్డి, పావులూరి వీరస్వామి చౌదరి ఎద్దులకు రూ.5వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. దాతలు గౌని మాధవరెడ్డి, బండారి వెంకటన్న, మాల నారాయణ బ్రదర్స్, వెంకట్‌రెడ్డి, సంజీవ, రాములు నగదును ఎద్దుల యాజమానులకు అందజేశారు. ఆలయ ధర్మకర్త గవిని చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, రవీందర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాసులు, రాము, రంజిత్‌కుమార్, నరహరి, జగన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయాలంటూ ధర్నా



మహమ్మదాబాద్: ప్రభుత్వానికి డీడీలు కట్టిన రైతులకు గొర్రెలు పంపిణీ చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రోడ్డుపై ధర్నా చేపట్టారు. జిల్లా నాయకుడు గిరమోని శ్రీనివాస్ మాట్లాడుతూ అప్పులు చేసి డీడీలు కట్టారని.. కాంగ్రెస్ ప్రభుత్వమైనా న్యాయం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు కుర్వకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పయాత్ర విజయవంతం చేయాలి

పాలమూరు: జిల్లాలో నిర్వహించే విజయ సంకల్ప యాత్ర జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్‌లో ప్రారంభం కానున్న యాత్ర పోస్టర్‌ను సోమవారం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, బాలరాజు, పాండురంగారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యవేక్షణ అవసరం

నవాబుపేట: గ్రామాల పర్యవేక్షణ చాలా అవసరమని స్పెషల్ అధికారులు విధిగా సందర్శన చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, ఈఓపీఆర్‌డీ బద్రునాయక్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్పెషల్ అధికారులు గ్రామాలకు రావడం లేదని ఆరోపణలు వస్తున్నాయని పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి కృష్ణకిషోర్, ఏపీఓ జ్యోతీ తదితరులు ఉన్నారు.

బాల్యవివాహాల పై అవగాహన

నవాబుపేట: బాల్య వివాహాల జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ నవీన్‌చంద్ర బాల్యవివాహాలతో అనర్థాలను వివరించారు. ఆర్గనైజర్ శంకర్, వైద్యసిబ్బంది అవినాష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మార్కుల పరిశీలన

చిన్నచింతకుంట: మండలంలోని కేజీబీవీ, ఉంద్యాల ఉన్నత పాఠశాల, విక్టరీ పాఠశాలల్లో మురళీకృష్ణ ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం సోమవారం పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరిశీలించింది. సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, హేమలత, విజయ్‌కుమార్, బాలస్వామి ఉన్నారు

ఈసీ మెంబర్‌గా సురేందర్‌బాబు

మహబూబ్‌నగర్ క్రీడలు: తెలంగాణ త్రైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా మహబూబ్‌నగర్‌కు చెందిన సీనియర్ క్రీడాకారుడు కె.సురేందర్‌బాబు ఎన్నికయ్యారు. గద్వాలలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సురేందర్‌బాబుకు సంబంధిత పత్రం అందజేశారు.

నేడు ఈదమ్మజాతర

మహమ్మదాబాద్: మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లిలో నేడు ఈదమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బోనాలతో ఊరేగింపు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

వైద్య ఉద్యోగులకు అండగా ఉంటాం

జడ్చర్ల టౌన్: వైద్య ఉద్యోగులకు అండగా ఉంటామని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల, జిల్లా అధ్యక్షుడు జైపాల్‌లు హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలోని అర్బన్‌హెల్త్ సెంటర్ వైద్య ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగులకు సభ్యత్వం నమోదు చేశారు. సిబ్బంది హెలెన్, పార్వతమ్మ, మణిమాల, భాగ్యమ్మ, సుభాషిణి, పద్మజ, సుజాత, లక్ష్మి, సాహిదా, పాల్గొన్నారు.

చరిత్రకు సజీవ సాక్ష్యం పురాతన నాణ్యాలు

చిన్నచింతకుంట: చరిత్రకు సజీవ సాక్ష్యంగా పురాతన నాణ్యాలు నిలుస్తాయని విద్యుత్‌శాఖ విశ్రాంత ఉద్యోగి నాగభూషణం అన్నారు. సోమవారం అప్పంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో వివిధ దేశాలకు చెందిన పురాతన నాణ్యలు, సముద్రాలల్లో దొరికే శంఖులు పదర్శన నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సువర్ణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చేయాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల జీపీఎఫ్ అకౌంట్‌లను ఆన్‌లైన్ చేసి సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో జెడ్పీసీఈఓ రాఘవేంద్రరావుకు నాయకులు విన్నవించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్‌నాయక్, హరినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, వైవీరావు తదితరులు పాల్గొన్నారు.

కులగణనను స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న కృష్ణయాదవ్

జడ్చర్ల టౌన్: రాష్ట్రంలో కులగణన చేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని.. అయితే.. చట్టబద్ధత కల్పించి కాలయాపన చేయకుండా ప్రారంభించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ కోరారు. సోమవారం ఎమ్మార్సీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితంగానే కులగణనకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. నాయకులు నిరంజన్, నర్సింహులు, లింగంపేట శేఖర్, సురభి విజయ్‌కుమార్, గోపాల్, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

లా కళాశాల ఏర్పాటు చేయండి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో లా కళాశాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాము, వంశీకుమార్, శ్రీను, హరిచంద్ర, వెంకటేశ్, రవి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: నిబంధనలకు విరుద్ధంగా గెస్ట్ లెక్చరర్‌ను కొనసాగిస్తున్న వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని పీయూ వీసీ ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డికి బంజారా గిరిజన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సంతోష్‌రాథోడ్ తదితరులు ఉన్నారు.

మార్మోగిన శివనామస్మరణ



మహమ్మదాబాద్: మండలకేంద్రంలో సోమవారం శివనామస్మరణ మార్మోగింది. శివాలయంలో మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపు చేపట్టారు. గురుస్వామి ఏక్‌నిరంజన్ ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. మాలాధారులు నరేశ్, అంజి, కృష్ణయ్య, బాలయ్య, అంజి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనే ధ్యేయం



భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: సంక్షేమ పాలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పొన్నకల్, కొమిరెడ్డిపల్లి, మూసాపేట, నిజాలాపూర్, జానంపేట, వేముల, దాసర్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించి సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వివిధ గ్రామాలకు చెందిన 128 మంది హైస్కూల్ విద్యార్థులకు ఎస్‌జీడీ ఫార్మా సహకారంతో సైకిళ్లను పంపిణీ చేశారు. సైన్స్ ఫేర్‌ను పరిశీలించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీహరి, శెట్టిశేఖర్, జగదీశ్వర్, నాగిరెడ్డి, విజయమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సోమవారం దమగ్నాపురంలో సీసీరోడ్డుకు భూమి పూజచేశారు. ఏఈ కురుమూర్తి, కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి విండో డైరెక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ కార్యక్రమంలో దేవతల వేషధారణలో విద్యార్థులు



సాంస్కృతిక నృత్యాలు చేస్తున్న పంచవటి విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పంచవటి విద్యాలయంలో సోమవారం ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కరస్పాండెంట్ అనితారెడ్డి, చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.